క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హన్మకొండ: హనుమకొండలోని పలు ప్రాంతాల్లో ఈనెల 7న విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని ఎన్పీడీసీఎల్ హనుమకొండ టౌన్ డీఈ సాంబరెడ్డి తెలిపారు. హనుమకొండ చౌరస్తా, అశోక కూడలి ప్రాంతంలో ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు, నక్కలగుట్ట మెయిన్ రోడ్డు, బాలసముద్రం స్విమ్మింగ్ పూల్ ఏరియా, ఎల్ఐసీ కార్యాలయం, ఏబీవీపీ కార్యాలయం, టెలిఫోన్ ఎక్చేంజీ, మాంగళ్య షాపింగ్ మాల్, దక్కన్ టవర్స్, రమేష్ స్కిన్ హాస్పిటల్ ప్రాంతాల్లో ఉదయం 7.30గంటల నుంచి 10.30గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

నేడు ఉచిత గుండె వైద్య శిబిరం

ఎంజీఎం: ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు ఆదివారం ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ అన్వర్ తెలిపారు. ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కాళీప్రసాద్, ఉపాధ్యక్షుడు అశోక్‌రెడ్డి, హనుమకొండ డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, వరంగల్ డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ హాజరవుతారని అన్వర్ పేర్కొన్నారు.

అవార్డు ప్రదానం



కాజీపేట: సర్ సీవీ.రామన్ యువ మేధావి అవార్డును కాజీపేట మండలం సోమిడి గ్రామ శివారులోని తాళ్ల పద్మావతి ఒలింపియాడ్ పాఠశాల విద్యార్థి మనోరిత అందుకుంది. హైదరాబాద్‌లో సుచిర్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో మనోరితకు అవార్డును ఆస్కార్ అవార్డు గ్రహీత సుభాష్ చంద్రబోస్ అందజేశారు. ఒలింపియాడ్ పరీక్షలో ప్రతిభాపాటవాలను ప్రదర్శించి అవార్డుకు మనోరిత ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు. ఈమేరకు ఆ విద్యార్థిని పాఠశాల చైర్మన్ తాళ్ల మల్లేశం, డైరెక్టర్లు తాళ్ల వంశీ, చైతన్య, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

చర్య తీసుకోవాలని వినతి



వరంగల్ చౌరస్తా: ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎఫ్‌డీఎస్, ఏఐఎస్‌బీ విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వరంగల్ ఎంఈఓ విజయ్‌కుమార్‌ను అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (ఏఐఎఫ్‌డీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున, ఆల్ ఇండియా స్టూడెంట్ బ్లాక్ (ఏఐఎస్‌బీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంఏ హకీం నవీద్ శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి 15వ తేదీ నుంచి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు ఒకపూట తరగతులు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం జీఓ జారీచేసినా వరంగల్‌లోని కొన్ని పాఠశాలలు నిబంధనలను విస్మరించి రెండు పూటలు తరగతులను నిర్వహిస్తున్నాయని తెలిపారు.

పోలీసుల కవాతు



కాజీపేట అర్బన్: రాబోవు పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మడికొండ పోలీసులు శనివారం కవాతు నిర్వహించారు. కాజీపేట మండలం మడికొండ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కడిపికొండ, రాంపేట గ్రామాల్లో కవాతు నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకుంటామని మడికొండ సీఐ ప్రతాప్ తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై రాజాబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

డిస్కౌంట్లను నిషేధించాలి

ఎంజీఎం / హన్మకొండ: రాష్ట్రంలో మందుల తయారీదారులు, హోల్‌సేల్, రిటైల్ అమ్మకందారులు భారీ డిస్కౌంట్ ప్రకటనలతో అనుచిత వ్యాపార పద్ధతులను అవలంబిస్తున్నారని వినియోగదారుల మండలి జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి, డాక్టర్ పల్లెపాడు దామోదర్ తెలిపారు. మందుల వ్యాపారుల డిస్కౌంట్లు, ఉచిత బహుమతులను నిషేధించాలని కోరుతూ డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ జాయింట్ డైరెక్టర్ గుగులోతు రాంధన్‌ను హైదరాబాద్‌లో శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బహిరంగ మార్కెట్‌లో అనేక మందుల అమ్మకదారులు 25నుంచి 85 శాతం వరకు డిస్కౌట్లు, ఉచిత సేవలను ప్రకటించడం వంటివి ఫార్మసీ యాక్ట్ -1948, కాంపిటీషన్ యాక్ట్ -2002, వినియోగదారుల రక్షణ చట్టం -2019 సీసీపీఏ రూల్స్ -2023 ప్రకారం చట్ట విరుద్ధమని జాయింట్ డైరెక్టర్‌కు వివరిస్తూ కొన్ని సంస్థలపై ఆధారాలతో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

మానవ విలువలు కలిగిన పార్టీ



హసన్‌పర్తి: మాట్లాడుతున్న అరూరి రమేష్



కరీమాబాద్‌లో ఆవిర్భావ వేడుకల్లో నాయకులు



నాయకులు, కార్యకర్తలతో ప్రదీప్‌రావు

హసన్‌పర్తి: మానవ విలువలు గల పార్టీ బీజేపీ అని ఆ పార్టీ లోక్‌సభ అభ్యర్థి అరూరి రమేష్ అన్నారు. బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షాలది కుటుంబ పార్టీ కాగా, భారతీయ జనతా పార్టీ కార్యకర్తల పార్టీగా పేర్కొన్నారు. కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ ప్రభారి మురళీధర్ గౌడ్, స్థానిక కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపల్లి కుమారస్వామి, జెడ్పీటీసీ సభ్యురాలు రేణుకుంట్ల సునీత, బీజేపీ రాష్ట్ర కమిటీ సభ్యుడు మారపల్లి చంద్రారెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు కొత్తకొండ సుభాష్, పీఏసీఎస్ చైర్మన్ జక్కు రమేష్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు తీగల భరత్‌గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ చకిలం రాజేశ్వర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అండగా..

హన్మకొండ: తెలంగాణలో రానున్న రోజుల్లో ప్రజలకు అండగా, అభివృద్ధికి భరోసాగా భారతీయ జనతా పార్టీ ఉంటుందని ఆ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ అన్నారు. బీజేపీ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని హనుమకొండ దీన్‌దయాళ్ నగర్‌లోని పార్టీ కార్యాలయంలో పార్టీ పతాకాన్ని శనివారం ఆవిష్కరించారు. అనంతరం టిఫిన్ బైఠక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణలో బీఆర్‌ఎస్ పార్టీ కనుమరుగవుతోందని, కాంగ్రెస్ పార్టీ పతనం ప్రారంభమైందని ఆరోపించారు.

కార్యక్రమంలో బీజేపీ నాయకులు రావు అమరేందర్ రెడ్డి, కందగట్ల సత్యనారాయణ, కడవేరు శ్రీనివాస్, జంపాల హరీష్, ధనలక్ష్మి, రాజేష్, బొల్లం శోభన్, కనుకుంట్ల నరేష్, గుండు హరిశంకర్, జెండా రమేష్, నర్మెట శ్రీనివాస్, నర్మెట రాజేష్, లింగాల శేఖర్, వేల్పుల శ్రీధర్, బండి సదానందం, లక్కాకుల గోపి, చిట్యాల రాహుల్, గుజ్జేటి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సామాన్య కార్యకర్తను సైతం ఎదగనిచ్చే పార్టీ

కాశిబుగ్గ: సామాన్య కార్యకర్తను సైతం ముఖ్యమంత్రి, ప్రధానమంత్రిని చేసే ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు అన్నారు. బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఓ సిటీలోని తన క్యాంపు కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఎగురవేసి 142వ బూత్‌లో టిఫిన్ బైఠక్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎరుకుల రఘునారెడ్డి, ఓం ప్రకాష్, మహేష్, తిరుమలేష్, రాజేందర్, విష్ణు, బ్రహ్మచారి, అరవింద్, శశిధర్, తదితరులు పాల్గొన్నారు.

పార్టీ తూర్పు కార్యాలయంలో..

దేశాయిపేట: బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా దేశాయిపేటరోడ్డులోని పార్టీ వరంగల్ తూర్పు కార్యాలయంలో జెండాను నాయకుడు డాక్టర్ వన్నాల వెంకటరమణ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ, దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ముంద్రాతి వెంకన్న, తాబేటి వెంకట్ గౌడ్, జన్ను సుబ్రహ్మణ్యం, విప్పా సుధాకర్, తోట సురేష్, గోవింద్ సింగ్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం

ఖిలా వరంగల్: బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని బీజేపీ నేత కొల్లూరి యోగానంద్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కందిమల్ల మహేష్ అన్నారు. బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వరంగల్ తూర్పుకోట, శంభునిపేట, రంగశాయిపేటలో బీజేపీ జెండాలను శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీజేపీ నేతలు మోహనాచారి, పరమేశ్వర్, బోయిన రాజు, దుగ్యాల అశోక్, మంద బాబురావు, వేల్పుల రాజేష్, శ్రీరామ్ వెంకన్న, చిట్ల సారయ్య, మానుపాటి రాజు తదితరులు పాల్గొన్నారు.

కరీమాబాద్‌లో..

కరీమాబాద్: గ్రేటర్ వరంగల్ పరిధిలోని 40వ డివిజన్ కరీమాబాద్‌లో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కుసుమ సతీష్‌బాబు ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో భాగంగా మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోల చంద్రమౌళి, దీన్‌దయాళ్, ఆకుతోట రాజు, రవీందర్, నాగరాజు, రాజు, రాము, శ్రీనివాస్, శరబంధం, చిన్నారావు, లింగమూర్తి, రాజయ్య, రవినాథ్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కుల సాధనకు ఐక్య ఉద్యమాలు



రణదివేకు నివాళులర్పిస్తున్న నాయకులు



కరీమాబాద్: ఉర్సుగుట్ట కార్యాలయంలో..

కేయూ క్యాంపస్: కార్మికుల హక్కుల సాధనకు ఐక్య ఉద్యమాలు చేయాలని సీఐటీయూ తెలంగాణ యూనివర్సిటీస్ రాష్ట్ర అధ్యక్షుడు మెట్టు రవి పిలుపునిచ్చారు. సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షుడు బీటీ.రణదివే వర్ధంతి కార్యక్రమాన్ని యూనివర్సిటీలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రణదివే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రవి మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటాలు నిర్వహించి 1990లో మరణించారని వివరించారు. కార్యక్రమంలో యూనివర్సిటీస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిరంజీవి, సీఐటీయూ కేయూ ప్రధాన కార్యదర్శి దేశిని రవికుమార్, కోశాధికారి మొగిలి రాజేందర్ పాల్గొన్నారు.

రణదివే ఆశయ సాధనకు కృషిచేయాలి

కరీమాబాద్: కార్మిక ఉద్యమ నేత, సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షుడు బీటీ.రణదివే ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరూ పాటుపడాలని సీఐటీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి కాసు మాధవి అన్నారు. ఉర్సు గుట్ట కార్యాలయంలో రణదివే వర్ధంతిని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి రామస్వామి, రవీందర్, మహబూబ్, ఇస్మాయిల్, మల్లేశం, రాజ్‌కుమార్, రాఘవరెడ్డి, యాదగిరి, రాజేందర్ పాల్గొన్నారు.

అక్రమంగా మద్యం నిల్వ చేస్తే చర్యలు



మద్యాన్ని చూపిస్తున్న ఏసీపీ, ఇన్‌స్పెక్టర్

ఖిలా వరంగల్: అనుమతులు లేకుండా అక్రమంగా మద్యం నిల్వచేసి విక్రయించినా, తరలించినా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని వరంగల్ సబ్ డివిజన్ ఏసీపీ నందిరామ్ నాయక్ హెచ్చరించారు. మిల్స్‌కాలనీ స్టేషన్ పరిధిలో మిల్స్‌కాలనీ ఇన్‌స్పెక్టర్ మల్లయ్య ఆధ్వర్యంలో ఆరు బెల్ట్‌షాపులపై శనివారం దాడులు నిర్వహించారు. అక్రమంగా నిల్వ చేసిన రూ.25వేల మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా వివరాలను ఏసీపీ వెల్లడించారు. వరంగల్ త్రికోట, పుప్పాలగుట్ట, లేబర్ కాలనీ, శివనగర్, రంగశాయిపేట తదితర ప్రాంతాల్లో అనుమతి లేకుండా నిల్వచేసి మద్యం విక్రయిస్తున్న బెల్ట్‌షాపులపై ఆకస్మిక దాడులు నిర్వహించి రూ.25వేల మద్యం స్వాధీనం చేసుకుని ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు ఏసీపీ తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున మద్యం నిల్వ చేసినా, అక్రమంగా తరలించినా చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్సైలు గోవర్ధన్, మున్నీరుల్లా, కానిస్టేబుళ్లు తదితరులు పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్



హసన్‌పర్తి: ఇఫ్తార్ విందులో ముస్లింలు

హసన్‌పర్తి: మత సామరస్యానికి ఇఫ్తార్ ప్రతీక అని బీఆర్‌ఎస్ డివిజన్ మాజీ అధ్యక్షుడు చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. నగరంలోని ఒకటవ డివిజన్ ముచ్చర్లలో శనివారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇఫ్తార్ విందుతో సోదరభావం పెంపొందుతుందని చెప్పారు. కార్యక్రమంలో మహ్మద్ సమద్, ఎండీ.బాబు, సలాం పాషా, అలీ, శ్రీధర్, రాజేష్, సారంగం, నర్సింహం, అంకూస్, సుమన్ పాల్గొన్నారు.

ముస్లిం మహిళలకు చీరల పంపిణీ

వరంగల్: రంజాన్ పండుగను పురస్కరించుకుని వరంగల్ ఎల్బీనగర్ ప్రాంతానికి చెందిన ముస్లిం మహిళలకు చీరలు, దుస్తులను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు మాట్లాడుతూ త్యాగానికి మారుపేరైన రంజాన్ పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు.

ట్రస్ట్ సేవలు ఆదర్శనీయం



కిట్లు పంపిణీ చేస్తున్న నవీద్‌బాబా, జబ్బార్

ఖిలా వరంగల్: తవక్కల్ వెల్ఫేర్ ట్రస్ట్ చేస్తున్న సేవలు ఆదర్శనీయమని ఉర్సు కరీమాబాద్ దర్గా పీఠాధిపతులు నవీద్‌బాబా ఉబేద్‌బాబా, ఈద్గా అధ్యక్షుడు ఎంఏ.జబ్బార్ అన్నారు. వరంగల్ ఉర్సు కరీమాబాద్‌లో తవక్కల్ వెల్ఫేర్ ట్రస్ట్ కమిటీ ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్, ఈద్గా అధ్యక్షుడు జబ్బార్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా (నిత్యావసరాల పంపిణీ) కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పేద ముస్లింలకు రంజాన్ కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో చాంద్ పాషా, ఎండీ.మగ్దుం, ఎండీ.అమ్జద్ పాల్గొన్నారు.

వృద్ధుడి అదృశ్యం

వరంగల్ క్రైం: సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎక్సైజ్ కాలనీకి చెందిన చుక్కల గంగాధర్ (76) గత నెల 31న తన ద్విచక్ర వాహనంపై ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఆయన కుమారుడు మహేందర్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సుబేదారి ఎస్సై సాంబయ్య తెలిపారు.

జన జాతరకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

హసన్‌పర్తి: హైదరాబాద్‌లోని తుక్కుగూడలో నిర్వహించిన జన జాతరకు మండలం నుంచి కాంగ్రెస్ శ్రేణులు తరలివెళ్లారు. కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వెంకటరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్‌లు బిల్లా ఉదయ్‌కుమార్‌రెడ్డి, మేర్గు రాజేష్, డివిజన్ అధ్యక్షులు కిరణ్, పొన్నాల రఘు, ప్రేమ్, శివరాం ప్రసాద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగళ్లపల్లి తిరుపతి, మాజీ సర్పంచ్‌లు పెసరు శ్రీనివాస్‌రెడ్డి, మధన్, దేవరకొండ అనిల్, బండా జీవన్‌రెడ్డి, జె.రవీందర్, సారంగపాణి, గోవర్ధన్ పాల్గొన్నారు.

మడికొండ: తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ శనివారం నిర్వహించిన జనగర్జన సభకు కాజీపేట మండలంలోని మడికొండ, ఉనికిచర్ల, టేకులగూడెం, రాంపూర్, కుమ్మరిగూడెం గ్రామాలను నుంచి పలువురు నాయకులు తరలివెళ్లారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ బిల్ల శ్రీలతరవీందర్, బైరి లింగమూర్తి, వస్కుల శంకర్, భాస్కర్, భిక్షపతి, గడ్డు రాజు, వస్కుల శ్రీనివాస్, మల్లికార్జున్, సంపత్‌రెడ్డి, నాగరాజు, తదితరులు ఉన్నారు.

కాశిబుగ్గ: 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్రకుమార్ ఆధ్వర్యంలో కాశిబుగ్గ నుంచి కాంగ్రెస్ కార్యకర్తలు జనజాతర సభకు తరలివెళ్లారు. 35వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు రేణుకుంట్ల శివకుమార్ ఆధ్వర్యంలో శివనగర్, ఏసిరెడ్డి నగర్ నుంచి, టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ ఆధ్వర్యంలో ఓసిటీ నుంచి పలువురు కార్యకర్తలు సభకు తరలివెళ్లారు. నల్గొండ రమేష్, కొత్తపల్లి శ్రీనివాస్, దాసరి రాజేష్, కూచన రవిందర్, శ్రీరాం రాజేష్ ఉన్నారు.

ప్రధాని మోదీ స్పందించకపోవడం బాధాకరం



ధర్నా చేస్తున్న ట్రైసిటీ పాస్టర్స్ సంఘం ప్రతినిధులు

హన్మకొండ: మణిపూర్‌లో మహిళలపై జరుగుతున్న అకృత్యాలు, అత్యాచారాల సంఘటనలపై ప్రధాన మంత్రి నరేంద్రమోదీ స్పందించకపోవడం బాధాకరమని ట్రైసిటీస్ పాస్టర్స్ ఫెల్లోషిప్ చైర్మన్ డేవిడ్ కొండ్ర, ప్రెసిడెంట్ బి.ఏలియా వాపోయారు. ఈమేరకు ప్రధాని మోదీ వైఖరిని నిరసిస్తూ ట్రైసిటీస్ పాస్టర్స్ ఫెల్లోషిప్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి ర్యాలీ నిర్వహించి హనుమకొండలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని మారుస్తామని మాట్లాడడం దుర్మార్గమని విమర్శించారు. దేశంలో క్రైస్తవులు, ముస్లింలు లేకుండా చేస్తామని కొందరు మాట్లాడుతున్న తీరు సరికాదన్నారు. కార్యక్రమంలో ట్రైసిటీ పాస్టర్స్ ఫెల్లోషిప్ ప్రతినిధులు అంబాల కుమార్, ఎం.విలియమ్స్, జనార్దన్, జాన్, తదితరులు పాల్గొన్నారు.

పాత ఫిట్‌నెస్, రెన్యూవల్ ఫీజులనే వర్తింపజేయాలి



వినతిపత్రం అందజేస్తున్న అసోసియేషన్ నాయకులు

వరంగల్: రవాణా శాఖలో 15ఏళ్లు దాటిన వాణిజ్య వాహనాలకు ఫిట్‌నెస్ ఫీజుల పెంపుపై హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారమే ఫిట్‌నెస్, రెన్యూవల్ ఫీజులను వర్తింపజేయాలని వరంగల్ జిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వేముల భూపాల్ సూచించారు. ఈమేరకు హనుమకొండ డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ (డీటీసీ) పుప్పాల శ్రీనివాస్‌ను శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఆ దిశగా చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కోశాధికారి ఎండీ.జాకీర్, జాయింట్ సెక్రటరీ ఎండీ.హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో మాదిగ భవనం నిర్మించాలి




ఎమ్మెల్యేకు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

హన్మకొండ: జిల్లా కేంద్రం హనుమకొండలో మాదిగ భవనాన్ని నిర్మించాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడు ఇల్లందుల రాజేష్ ఖన్నా కోరారు. హనుమకొండ బాలసముద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని శనివారం కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ హైదరాబాద్ బంజారాహిల్స్‌లో మాదిగలకు మాదిగ భవన్ కోసం స్థలం కేటాయించి నిర్మిస్తానని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని, అదేవిధంగా జిల్లా కేంద్రంలో మాదిగ భవన్ నిర్మాణానికి ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి విజయకుమార్, నాయకులు మేడ స్వామి, సిలువేరు సుధాకర్, బచ్చు మొగిలి, జన్ను సంజీవ్, తీగల సుధన్, రాజశేఖర్, గిన్నారపు అనిల్ కుమార్, రాజేందర్ పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు



రామన్నపేట: మట్టెవాడలోని వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవ వేడుకలు ఐదు రోజులుగా వైభవంగా కొనసాగుతున్నాయి. వేడుకల్లో భాగంగా శనివారం ఉదయం భువరహా ఇష్టి, సదస్యం వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నగరంతో పాటు యాదగిరిగుట్ట, వేములవాడ, హైదరాబాద్ ప్రాంతాల నుంచి విచ్చేసిన 14మంది వేద పండితులతో పూజలు నిర్వహించి ఆశీర్వచన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా కళాదర కూచిపూడి నృత్యక్షేత్రం కాళేశ్వరం అనూష శిష్యబృందం ఇరుకుల్ల ఉదణ్య, పాలారపు విష్ణుప్రియ, రుషిక, నగీష తమ నృత్యంతో అలరించారు.

చిందు యక్షగాన కళాకారులను ఆదుకోవాలి

కాజీపేట: కళను నమ్ముకుని జీవించే చిందు యక్షగాన కళాకారులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని సంఘం జిల్లా కార్యదర్శి గడ్డం మూగయ్య విజ్ఞప్తి చేశారు. కాజీపేట మండలం సోమిడిలో శనివారం ఆయన మాట్లాడుతూ రెండేళ్లకు పైగా కరోనా మహమ్మారి వల్ల కళాకారులకు ఉపాధి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి కోల్పోయి రోడ్డున పడిన కుటుంబాలకు ప్రత్యేక ఉపాధి కల్పన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం సభ్యులు గడ్డం వీరన్న, శ్రీనివాస్, రాజులు, తదితరులు పాల్గొన్నారు.

నిఘా నేత్రాలతో నేరాల నియంత్రణ



హసన్‌పర్తి: సీసీ కెమెరాలతో నేరాలను అరికట్టవచ్చని పోలీస్ ఇన్‌స్పెక్టర్ సురేష్ అన్నారు. హసన్‌పర్తి పోలీస్‌స్టేషన్ పరిధిలోని వంగపహాడ్‌లో శుక్రవారం రాత్రి సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఏ సంఘటనలు జరిగినా సీసీ కెమెరాల్లో నిక్షిప్తమవుతాయని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిని గుర్తించవచ్చని చెప్పారు. కార్యక్రమంలో ఎస్సై సురేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చురుగ్గా సాగుతున్న పనులు



కాజీపేట: మున్సిపల్ అధికారుల పర్యవేక్షణలో కాజీపేట ఈద్గా మైదానంతో పాటు కబ్రస్థాన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను ముస్లిం మైనార్టీ సంఘం పెద్దలు శనివారం పరిశీలించారు. రంజాన్ రోజు పట్టణంలోని ముస్లింలు భారీగా తరలివచ్చి ప్రత్యేక నమాజు చేసే ఈద్గా మైదానాన్ని కార్పొరేటర్ విజయశ్రీ రజాలీ విజ్ఞప్తి మేరకు మున్సిపల్ అధికారులు మిషన్ల సహాయంతో చదును చేసే పనులను చేపట్టారు. ఈ పనులను ఎస్సై రవీందర్, సిబ్బంది రవి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

శ్వేతార్క ఆలయంలో పూజలు



కాజీపేట: కాజీపేట స్వయంభూ శ్వేతార్క మూలగణపతి దేవాలయ ఆవరణలోని జేష్ఠాదేవి సమేత శనీశ్వరుడికి భక్తులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వైదిక కార్యక్రమాల నిర్వాహకుడు ఐనవోలు సాయికృష్ణ శర్మ ఆధ్వర్యంలో అర్ధమ శని, ఏలినాటి శని దోష పరిహారాల కోసం భక్తులు పూజలు చేశారు. శనీశ్వరుడికి నువ్వుల నూనెతో అభిషేకం చేసి ప్రత్యేక అలంకరణ చేశారు. ఆలయ వైదిక కార్యక్రమాల నిర్వాహకుడు రాధాకృష్ణశర్మ పర్యవేక్షణలో నిత్య సహస్ర మోదక హోమం, పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం అన్నపూర్ణ భవన్‌లో అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ పీఆర్వో అయిత మణిదీప్, మేనేజర్ రవి, సుధీర్‌కుమార్, శ్రావణి, సేవకులు అనురాధ, గంజి భవాని, ప్రదీప్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారి యశ్వతకు చేయూత

కాజీపేట: కాజీపేట బాపూజీనగర్ కాలనీకి చెందిన తోకల సర్వేష్ కుమార్తె యశ్వత (4)కు వైద్య చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు చెందిన అక్షిత ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు సన్నీకుమార్ రాపాక ఆర్థిక చేయూతనందించారు. యశ్వత మానసిక స్థితి సరిగ్గా లేక చికిత్స చేయించడం కోసం తల్లిదండ్రులు పడుతున్న మనోవేదనను సోషల్ మీడియాలో చూసి సన్నీకుమార్ స్పందించి చేయూతనందించారు.

ఎస్సారెస్పీ భూముల్లో ఆక్రమణల తొలగింపు

- భారీగా పోలీసు బలగాల మోహరింపు
- హైకోర్టు ఉత్తర్వుల మేరకు కూల్చివేతలు



గుడిసెలు కూల్చివేశారని చూపిస్తున్న బాధితులు

వరంగల్: నగరంలోని 3వ డివిజన్ పైడిపల్లి శివారు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు భూముల్లోని గుడిసెలను శనివారం తెల్లవారుజామున భారీ పోలీసు బందోబస్తుతో తొలగించారు. రెండేళ్ల క్రితం ఎస్సారెస్పీ కాల్వల పక్కనే ఉన్న భూములను సీపీఎం ఆధ్వర్యంలో సుమారు 1,560 కుటుంబాలు ఆక్రమించి గుడిసెలు వేసుకుని స్టాలిన్ నగర్‌గా నామకరణం చేసుకున్నారు. ఈఅక్రమణలపై ఆప్రాంతానికి చెందిన రైతులు హైకోర్టును ఆశ్రయించగా.. ఇటీవల తొలగించాలని ఆదేశాలు వచ్చినట్లు సమాచారం. హైకోర్టు ఉత్తర్వులతో కలెక్టర్, వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఇరిగేషన్, రెవెన్యూ అధికారుల సమక్షంలో పోలీసుల బందోబస్తు మధ్య జీడబ్ల్యూఎంసీ, బలగాలు తొలగింపు కార్యక్రమం చేపట్టాయి. అర్ధరాత్రి నుంచి ప్రారంభమైన ఈఆపరేషన్ ఉదయం 6గంటల వరకు పూర్తయ్యింది. రెండేళ్లుగా నగరం చుట్టుపక్కల ఉన్న చెరువులు, ప్రభుత్వ భూములను అక్రమించుకున్న గుడిసెల తొలగింపు కార్యక్రమం దాదాపు పూర్తయ్యిందని తెలుస్తోంది. ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్, వరంగల్ ఆర్డీఓ దత్తు, మామునూరు ఏసీపీ తిరుపతి, వరంగల్ తహసీల్దార్ మహ్మద్ ఇక్బాల్, ఏనుమాముల ఇన్‌స్పెక్టర్ పులి రమేశ్, ఇరిగేషన్ ఏఈ సునీత, రెవెన్యూ, పోలీసు జీడబ్ల్యూఎంసీ, అధికారులు పాల్గొన్నారు.

ఇళ్లు కట్టివ్వాలి: సీపీఎం

వరంగల్ 3వ డివిజన్ పైడిపల్లి శివారులోని స్టాలిన్ నగర్‌లో ఎస్సారెస్పీ భూముల్లో పేదలు గుడిసెలను వేసుకుని నివసిస్తుంటే కూల్చివేయడం దారుణమని ఈపేదలకు ప్రభుత్వమే ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇవ్వాలని సీపీఎం నాయకులు అక్కినపెల్లి యాదగిరి డిమాండ్ చేశారు. గుడిసెలు కూల్చివేసిన ప్రాంతాలను సందర్శించిన నాయకులు మాట్లాడుతూ.. రైతులపై ఉద్దేశపూర్వకంగా కేసులు పెట్టి శనివారం ఉదయం 2:30 గంటల నుంచి 400 మంది పోలీసులు 200 మంది ఇతర సిబ్బంది అధికారులు మూకుమ్మడిగా గుడిసెలపై దాడి చేశారన్నారు. జేసీబీలతో, డోజర్లతో పెద్ద ఎత్తున గుడిసెలను నేలమట్టం చేయడం సరికాదన్నారు. మానవతా దృక్పథంతో ఆలోచించకుండా అర్ధరాత్రి ప్రజలు నిద్రలో ఉన్నప్పుడు నిత్యవసర వస్తువులన్నీ గుడిసెల్లో ఉన్నప్పటికీ వాటిని కనీసం పక్కన పెట్టుకునే అవకాశం కూడా ఇవ్వలేదన్నారు. రెండేళ్లుగా నివాసం ఉంటున్న పేదలు ఇప్పుడు నిరాశ్రయులయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడికి సన్మానం



ఖిలా వరంగల్: పడమర కోట పోచమ్మ దేవాలయ ప్రాంగణంలో నేస్తం హెల్పింగ్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆకులపెల్లి యాకోబు ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తీగల జీవన్‌గౌడ్ ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాది జీవన్‌గౌడ్‌ను నేస్తం హెల్పింగ్ సొసైటీ ప్రతినిధులు సన్మానించారు. కార్యక్రమంలో కుమారస్వామి, మైదం కిరణ్ కుమార్, బిట్ల సత్యనారాయణ, కరుణాకర్, పోశాల సారంగపాణి, ఆకుల చందర్, సురేష్, బుర్ర వాణి, గద్దల ఐజాక్, రవి, ప్రేమ్ సాగర్, మాలతీబాబు తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
వరంగల్ అర్బన్:
9951602875 9553955722
9010299096
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఎల్. రాజేష్ వర్మ (SR) : 9885438059 (హన్మకొండ)
కె. సుధాకర్ (ACO) : 9177258410 (హన్మకొండ)
పి. చంద్రశేఖర్ (ACO) : 8074606274 (వరంగల్)
జి. రవియాదవ్ (ACO) : 9032782191 (కాజీపేట)